విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

కళాకారులను ఆదరించాలి

విశాలాంధ్ర-అమరావతి : సంగీత సాహిత్యంతో నటనాచాతుర్యంతో ప్రేక్షకులను ఆనందింపచేస్తూ నటనే జీవితంగా భావిస్తూ పౌరాణిక, జానపద నాటకాలు ప్రదర్శిస్తున్న కళాకారులు నేడు అంధకారంలో జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారని, వారిని ప్రభుత్వ, ప్రేక్షక దేవుళ్లు ఆదరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, శ్రీ సాయి నటరాజ నాట్యమండలి అధ్యక్షులు పొదిలి మల్లేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పెద్దకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు కోరారు. కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం ప్రజా చైతన్య కోసం సమాజంలో మార్పు ప్రధాన ధ్యేయంగా మూడు రోజులుగా అమరావతిలో ప్రదర్శిస్తున్న పౌరాణిక, జానపద నాటకాల ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. అనంతరం మహారథి కర్ణ మయసభ దుర్యో ధన పాత్ర, రాజనర్తకి సీన్ రామాంజనేయ యుద్ధం తదితర పాత్రలు నటించిన కళాకారులను ఘనంగా సత్కరించారు. సత్కారం పొందిన వారిలో సుమారు 80 మంది కళాకారులు రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో నాటక ప్రదర్శన ఇచ్చి ప్రజలను ఆనందింపజేసిన వారిలో ఉండటం విశేషం. ప్రముఖ నటులు, కళాకారులు, రచయితలు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్త నిల్వలు

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : మండల పరిధిలోని అనంతవరప్పాడు బీసీ కాలనీలో పాఠశాల కూడలిలో చెత్త నిల్వలు పేరుకుపోయాయి. దుర్వాసన రాకుండా అక్కడి చెత్త తొలగించాలని గ్రామస్తులు కోరారు.

వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : వింజనంపాడు చమళ్ళమూడి మధ్య గోదాముల సమీపంలో ఆర్ అండ్ బీ రోడ్డుపై 100కుపైగా లారీలు నిలపడం వలన ఆర్టీసీ బస్సులు, పాఠశాల బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది.

మరియమాత మాసోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : మండలంలోని ముట్లూరు పునీత సౌరి దేవాలయ ప్రాంగణంలో మాత మాసోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయని విచారణ మత గురువు దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత మరియ మాతను కొనియాడాలని సూచించారు. మే 31న అమ్మవారి స్వరూపం ప్రదక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

చంద్రన్న షాదీ తోఫా అందజేత

విశాలాంధ్ర-గుంటూరు : తూర్పు నియోజకవర్గంలో నిరుపేద మైనారిటీ వధువు వివాహానికి చంద్రన్న షాదీ తోఫాను లాల్ జాన్ బాషా యువసేన బుధవారం అందజేసింది. ఈ సందర్భంగా లాల్ జాన్ బాషా యువసేన అధ్యక్షుడు ఇలాహి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎటువంటి షరతులు లేని దుల్హన్ పథకాన్ని కొనసాగించేవారని కానీ నేడు పరిస్థితి చాలా భిన్నంగా ఉందన్నారు. దుల్హన్ పథకాన్ని కొనసాగించలేని ఈ అసమర్థత ప్రభుత్వం కావాలని లేని షరతులు విధించి మైనార్టీలను మోసం చేసిందని వ్యాఖ్యానించారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-తెనాలి : అకాల వర్షాల వలన జొన్న, మొక్కజొన్న రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, వారికి ప్రభుత్వం వెంటనే సహాయం చేయాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం రాజేంద్రప్రసాద్ తెనాలి నియోజకవర్గ గ్రామా ల్లోని పంటపొలాల్లో దెబ్బతిన్న జొన్న, మొక్కజొన్న కల్లాలను పరిశీలించారు. రైతులు జొన్న, మొక్కజొన్న గింజలను చూపించి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకుండా వర్షాల పాలైందని రైతులు తమ మొరను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆలపాటి వారిని ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. ఇంత నష్టం జరుగుతున్న అధికార పార్టీలకు ఏమాత్రం దయాదాక్షిణ్యాలు లేకుండా చోద్యం చూస్తున్నారని చెప్పారు. రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వంతో డిమాండ్ చేసి మీకు నష్ట పరిహారం ఇప్పించే ప్రయత్నం చేస్తానని ఓదార్చారు. పర్యటనలో ఆయా ప్రాంతాల ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నాను.

పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: పసుపు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర రైతు సంఘం నాయకులు కోరారు. మండల కేంద్రమైన దుగ్గిరాల రైలు పేటలో పసుపు వర్తకుల సంఘ భవనం నందు బుధవారం పసుపు రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు. రైతులు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో రాష్ట్ర రైతు సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పసుపు రైతులకు, గిట్టుబాటు ధర లేక కుదేలవుతున్నారన్నారు. రైతులు పసుపు సాగుపై పెట్టిన పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం 23 రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించిన పసుపు ధరకు మద్దతు ధర ప్రకటించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021లో మద్దతు ధర 6,850 ప్రకటించినప్పటికీ కొనుగోలు చేయలేదన్నారు. దీంతో రైతులు వ్యాపారులకు విక్రయించి నష్టపోతున్నారన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, జొన్న శివశంకర్, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

రైతుల ఆశల్ని దెబ్బతీసిన అకాల వర్షం

విశాలాంధ్ర-పెదనందిపాడు: అకాల వర్షం రైతుల్ని తీవ్రంగా దెబ్బతీసింది. మొక్కజొన్న, మిరప, శనగలు వర్షం దాటికి వారీగా దెబ్బతిన్నాయి. పంటలు చివరి దశలో ఉన్నాయి. పంటలను కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. గొర్రెనుడు కరుణించాలని ప్రార్థిస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు చెప్పటంతో రైతులు పట్టాలు కప్పుకొని మిర్చి పంటలను కాపాడుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు.

బ్యాంకుల చుట్టూ మహిళల ప్రదక్షిణలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: బటన్ నొక్కితే చాలు డబ్బులు వస్తాయని ఆశపడ్డ మహిళలకు నిరాశే మిగిలింది. నెలరోజుల క్రితం అట్టహాసంగా ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని ఒక వెయ్యి మూడు గ్రూపులు కాను 108 గ్రూపులకు మాత్రమే డబ్బులు జమయ్యాయి. మిగిలిన గ్రూపులకు డబ్బులు జమ కాకపోవటంతో మహిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

మార్క్షయింటు పిరమిల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్‌వారి సూచనలు పొంది ఇందుమూలముగా యావన్మందికీ తెలియ జేయునదేమనగా, 1)తాడిబోయిన వెంకటేశ్వర రావు,తండ్రి.మహేశ్వరరావు,2)గోపిదేశి శ్రీనివాస రావు, తండ్రి. వెంకటేశ్వరరావు ఆస్తిని తనఖా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించి నారు కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబం ధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లెయిములు ఉన్నచో 7 రోజులలోపు తెలియచేయవలెను. ఎట్టి అభ్యంతరములు, క్లెయిములు రానిచో మార్క్ యింటు సదరు 1)తాడిబోయిన వెంకటేశ్వరరావు, 2)గోపిదేశి శ్రీనివాసరావు గార్లకు ఋణం మంజూరు చేయును.

షెడ్యూలు: గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, తాడికొండ(మం), బందారుపల్లి శివారు, గరిక పాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన బందారుపల్లి గ్రామం తూలూకు డి.నెం.866రు విక్రయించిన ఆస్తికి హద్దులు. తూర్పు: వేల్పూరి నాగ మల్లేశ్వరరావు, ముప్పా శివయ్య, అ.57లు, దక్షిణం: బొల్లిబోయిన వీరయ్య, అ.38లు, పడమర: బొల్లిబోయిన వీరయ్య, ముప్పా ఏడు కొండలు,అ.59లు, ఉత్తరం: పంచాయితీబజారు. ఈ హద్దుల మధ్యగల చ.గ.248స్థలము అందలి ఆర్.సి.సి.డాబా యిల్లు, ఈ ఆస్తికి సంబంధించిన ద.నెం.672/2021,యస్.ఆర్.ఓ. కొరిటెపాడు.

కె. ప్రమీళ, అడ్వకేట్
డోర్.నెం.4-18-29, చంద్రమౌళినగర్, గుంటూరు.

CHANGE OF NAME

I, **AYYAGARI SRI NAGESH** S/o. **AYYAGARI VENKATA SURYA SUBBARAYUDU,** R/o. D.No.5-41-34, Sri Lakshmi Nivas, Near Guravaiah Degree College, 6/7 Brodipet, Guntur-522002, Guntur District, Andhra Pradesh, have changed my daughter's name from **AYYAGARI SRI NAGA SAI SAMEERA NEHA NEHARIKA** (Old Name) to **AYYAGARI SRI NAGA SAI SAMEERA NEHA NIHARIKA.** Hereafter she will be known as **AYYAGARI SRI NAGA SAI SAMEERA NEHA NIHARIKA.**

CHANGE OF NAME

PATAN MUNEERA (OLD NAME), **W/o. PATAN CHAN BASHA** resident of D.No. 65-9-919, Anandapet 9th lane Street, Ponnuru Road, Guntur 522003. Changed my named from **PATAN MUNEERA** to **PATAN MUNNI** Henceforth I will be known as **PATAN MUNNI.**

CHANGE OF NAME

I, **MADHU DEVI** (Old Name) W/o. **MUKESH JAIN SANGHAVI**, R/o. D.No.5-40-3, Guru Krupa Nivas, 5/7 Brodipet, Guntur - 522002, Guntur District, Andhra Pradesh, have changed my name to **MADHU JAIN.** Hereafter my name is known as **MADHU JAIN.**

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపే వరకు పోరు

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కు కర్మాగారం కోసం పోరాటాలు జరుగుతున్నాయని, విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతంగా నిర్వహిస్తామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంగళగిరి సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం కోసం ఆనాడు వామపక్ష పార్టీ నాయకులు త్యాగం చేశారని, విశాఖపట్నంలో 32 మంది యువకుల బలి దానంతో కర్మాగారాన్ని స్థాపించారని గుర్తుచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మాలంటే దాని విలువ కట్టాలని దాని కోసం కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీలను ప్లాంట్‌లోనికి రానివ్వలేదు... 20 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ వాటాలు అమ్మాలని ప్రయత్నించిన ఇంతవరకు ఒక్క శాతం కూడా అమ్మలేకపోయారంటే దానికి కమ్యూనిస్టుల పోరాటమే కారణమని అన్నారు. బీజేపీ ప్రభుత్వ కుట్ర వల్ల విశాఖ స్టీల్ నష్టాల్లో ఉందని, 100 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో విశాఖ స్టీల్ నడపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి అదానీ, అంబానీ లాంటి బహుళ సంస్థ అధినేతలకి ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రానున్న కాలంలో విశాఖ స్టీల్ కోసం మరిన్ని పోరాటాలు కొనసాగిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రైవేటీకరణ నిలిపివేయాలని ముప్పాళ్ల డిమాండ్ చేశారు. సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, జాలాది జాన్ బాబు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, చిన్ని సత్యనారాయణ, అన్నవరపు ప్రభాకర్, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కాబోతు ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు అమ్మకాన్ని అడ్డుకుంటాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని చూస్తున్న మోదీ ప్రభుత్వ కుట్రలను తిప్పికొడతామని హెచ్చరించారు. విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతుగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వామపక్షాలు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు', 'మోదీ హఠావో దేశ్ బచావో' అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకోను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు, పోలీసులకు మధ్య కొంత పెనుగులాట చోటుచేసుకుంది. తొలుత జంగాల మీడియాతో మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ను వంద శాతం సామర్థ్యంతో నడపాల్సిందేనంటూ డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయవద్దంటూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినా ప్రజాభిప్రాయాన్ని మోదీ సర్కార్ పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. ఇటీవల కేంద్ర మంత్రి విశాఖను సందర్శించినప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకంపై ఉదయం ఒక మాట, సాయంత్రం ఒక మాట, చివరికి కేంద్ర ప్రభుత్వం అమ్మేది అమ్మేదేనని ప్రకటించడం తెలుగు ప్రజల పోరాటాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. జెండాలను పక్కనపెట్టి విశాఖ ఉక్కు పరిరక్షణే అజెండాగా రాష్ట్రంలోని అన్ని పార్టీలు పోరాటం చేస్తున్నాయని, అయినా మోదీ ప్రభుత్వం పరిశ్రమను ప్రైవేట్‌కు కట్ట బెట్టేందుకు ప్రయత్నం చేస్తూనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాతీ పెట్టుబడిదారులకు దోచి పెట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టి విశాఖ ఉక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కార్య దర్శి పాశం రామారావు, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం నగర కార్యదర్శి కె.నళినికాంత్, సీపీఐ నగర కమిటీ సభ్యులు చల్లా మరియదాసు, యశ్వంత్, సమితి సభ్యులు నూతలపాటి చిన్న, షేక్ వలి, జంగాల చైతన్య, జగన్నాథం, బీవీఆర్, ఏగయ్య, దత్తు, సీపీఎం నాయకులు నికల్సన్, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, సీపీఐ (ఎంఎల్) నాయకులు గనిరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జనగర్జన

విశాలాంధ్ర-తెనాలి : విశాఖఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో నాడు 32 మంది విద్యార్థులు ప్రాణత్యాగం, 70 మంది వామపక్ష ప్రతినిధులు పదవీ త్యాగం చేసి సాధించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నేడు ప్రైవేటీకరణ చేయడం దారుణం అని వక్తలు పేర్కొన్నారు. తెనాలిలో బుధవారం రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు ముందస్తు చర్యగా ఏఐటీయూసీ నాయకులను గృహనిర్బంధం చేశారు. అయినా బోసురోడ్డులోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా॥చందు సాంబశివుడు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేసేందుకు సిద్ధమవుతున్న కేంద్రానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పలు సంఘాలవారు విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మహ్మద్ ఖుద్దూష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పొన్నూరు శశి, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందారు రవికాంత్, టిఎన్‌టియుసి అధ్యక్షుడు అన్నం పిన్నారావు, ఎఐటియుసి నాయకులు మునిపల్లి శ్రీకాంత్, బి.కృష్ణ, ఎఐఎస్ఎఫ్ అధ్యక్షులు పాశం వెంకటేష్, బిసి సంఘ అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజాపోరాటాలను ఆపలేరు

అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాలను ఆపలేరని, ప్రశాంతంగా విశాఖఉక్కును కాపాడుకొనే ప్రయత్నంలో రాష్ట్రప్రభుత్వ పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం తగదని తెనాలి నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు హెచ్చరించారు. అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజాపోరా టాల్లో వెనకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. లక్షల కోట్ల రూపాయల విలువ చేసే ఫ్యాక్టరీని వేలకోట్ల రూపాయలకు కారుచౌకగా పెట్టుబడిదారులకు అమ్మటానికి మోదీ ప్రభుత్వం పూనుకోవడం సరైంది కాదని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న విధానాన్ని రాష్ట్ర ప్రజలు సమైక్యంగా తిప్పికొట్టాలన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ వామపక్షాల చేపట్టిన రాస్తారోకో మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను అదానీ, అంబానీలకు కట్టబెడుతూ దేశాన్ని నిలువునా దోపిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి తలమానికమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లావు అంకమ్మ చౌదరి, వణుకూరి శ్రీనివాస్ రెడ్డి, అంబటి రత్తయ్య, వెంకటరెడ్డి, జవహర్ బాబు, చెన్నంశెట్టి సాంబశివరావు, సయ్యద్ జాని గోల్డ్, పోల్ రెడ్డి, కంతేటి యలమంద, బిల్లా శ్రీను, ప్రసాద్, బాబు రావు, సయ్యద్ జాని, మల్లవరపు చిన్న, బోడపాటి శ్రీను, వాల్మీకి శ్రీనివాస్, భాగ్యరాజ్, నాగుల్ మీరా, రెహమాన్, ఖాదర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల రాస్తారోకో

విశాలాంధ్ర-మంగళగిరి: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరించడానికి వ్యతిరేకిస్తూ సిపిఐ, సిపిఎం, టిడిపి, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. తొలుత ఆయా పార్టీల కార్యాలయం నుండి ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడ హనుమంతరావు, సిపిఐ నియోజకవర్ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, టిడిపి నాయకులు వాకా మాధవరావు మాట్లాడారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకోవడం జరిగిందని వివరించారు. సిపిఐ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వర రావు, జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి, అన్నవరపు ప్రభాకర్, నియో జకవర్గ అధ్యక్షులు, చిన్ని సత్యనారాయణ, పిల్లలమరి నాగేశ్వరరావు పంతగాని మరియదాసు, శ్రీనివాసరావు, కాబోతు ఈశ్వరరావు, సత్యానందం, దొడ్డి ఈశ్వరరావు, మరియదాసు, ఎం వెంకటేశ్వరులు, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, గణేష్, బి స్వామినాథ్, హేమ సుందర్ రావ్, టిడిపి నాయకులు దుర్గారావు, రామారావు, వెంకటేశ్వరరావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడేపల్లి: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీలు, వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపో వడంతో పోలీసులు చేరుకుని నాయకులతో సంప్రదించి రాస్తారోకో విరమింపజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శులు ముసునూర్ సుహాస్, ఏఐటీయూసీ నాయకులు తుడిమెల్ల వెంకటయ్య, మునగాల రామారావు, సిపిఎం నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కొట్టె కరుణాకరరావు, గాదె సుబ్బారెడ్డి, ఐటీయూ నాయకులు యం.చెన్నయ్య, ఎ.ఐ.ఎఫ్.టి. యు నాయకులు కె. ఆదినారాయణ పాల్గొన్నారు.

నిఘా నేత్రాల ఏర్పాటు

విశాలాంధ్ర-పెదనందిపాడు: పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సిబ్బంది కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వాటిని అమర్చారు. ఆవరణలోకి వచ్చిన వారిని కూడా చిత్రీకరించే విధంగా కెమెరాలు ఏర్పాటు చేశారు.

సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ రెవ.డా.సిస్టర్ పి.ఫాతిమా రాణి విద్యార్థినులకు సూచించారు. బుధవారం స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా, పీజీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్' అంశంపై సెమినార్ నిర్వహించారు. చేబ్రోల్ ఇంజనీరింగ్ కళాశాలలోని అసోసియేట్ ప్రొఫెసర్, రిసోర్స్‌పర్సన్ జి.రామాంజయ్ సైబర్ సెక్యూరిటీ అంశాలను టెక్నికల్‌గా, విశ్లేషణాత్మకంగా వివరించారు. తొలుత ప్రిన్సిపల్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. నేటి ఆధునిక టెక్నాలజీ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థినులు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందుకున్నారు. ఎంసీఏ, బీఎస్సీ, బీసీఏ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీపీఐ, సీపీఎం నాయకుల అరెస్ట్

విశాలాంధ్ర-తాడేపల్లి: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం కాకుండా అడ్డుకునేందుకు సాగుతున్న పోరాటానికి మద్దతుగా బుధవారం తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద తలపెట్టిన రాస్తారోకో కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు తాడేపల్లి పోలీసులు సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావులను అరెస్టు చేసి తాడేపల్లి స్టేషన్‌కు తరలించారు. సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య తాడేపల్లి పోలీస్ స్టేషన్‌రే వెళ్ళి వామపక్ష నాయకులను పరామర్శించారు.

15లోపు పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి: సీఆర్డీఏ పరిధిలో తుళ్ళూరు, మంగళగిరి మండలాల్లోని పేదలకు నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద ఇంటి స్థలాలకు సంబంధించి ఫ్లాట్ల అభివృద్ధి పనులు ఈ నెల 15 వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం సంయుక్త కలెక్టర్ రాజకుమారితో కలసి సీఆర్డీఏ పరిధిలోని నవులూరు, కృష్ణాయపాలెం, నిడమర్రు గ్రామ పరిధిలో ఏర్పాటు చేస్తున్న లే అవుట్ల స్థల పరిశీలన చేశారు. లే అవుట్లలో ఇంకా కొంత మేర చేయాల్సిన జంగిల్ క్లియరెన్స్ పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, యంటీయంసీ కమిషనర్ శారద, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్లు సాయిశ్రీ, మోవిడి వాణి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ యుగంధర్ కుమార్, మంగళగిరి తహశీల్దార్ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ తిరునాళ్ళ

విశాలాంధ్ర-పెదనందిపాడు: పోలేరమ్మ తల్లి తిరుణాల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఉప్పలపాడులో పనుల పండుగగా జరిగిం. అమ్మవారిని గ్రామస్తులు పసుపు కుంకుమ పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు . మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు సమర్పించారు.

ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పెదనందిపాడు: నిజాన్ని నిర్భయంగా నిస్వార్థంగా తమ గళంతో తమ కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న పాత్రికేయ మిత్రులకు ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు జేరా మోహన్ రావు శుభాకాంక్షలు తెలిపారు.

టార్గెట్లు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : మండలంలోని వివిధ గ్రామాలలో జగనన్న కాలనీల నిర్మాణం వేగవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. పొన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లోని జగనన్న కాలనీలో గృహాల నిర్మించేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆయా సచివాలయాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు టార్గెట్లు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో గ్రామాల వారీగా జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణ పనులను గూర్చి ఇంజనీరింగ్ సిబ్బందిని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవనం శేషమాంబ, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ రాజశేఖర్ రెడ్డి, ఈఓపిఆర్డి శివ సుబ్రహ్మణ్యం, వివిధ గ్రామాల సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బందితో పాటు కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు ముందుకు రావాలి

విశాలాంధ్ర-పొన్నూరు: విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణకై గత 800 రోజులకు పైగా జరుగుతున్న ఉద్యమానికి మద్దతుగా పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నాకు ఏఐటియుసి పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపని గోవిందరాజు అధ్యక్షత వహించగా ఏఐటియుసి పొన్నూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆరేటి రామారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారంను మోది ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని ఆంధ్ర జాతి పౌరుషం ఉన్న ప్రతి ఒక్కరూ విశాఖ ఉక్కు కర్మాగారంను కాపాడుకోవాలని ఆరేటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మిక్కిలి బాబురావు, ప్రభుదాస్, సీతారామయ్య, బాబురావు, రవిపాల్, ఆరేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల రాస్తారోకో

విశాలాంధ్ర-పెదకాకాని: విశాఖ ఉక్కును పరిరక్షించాలని కోరుతూ పెదకాకానిలో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం పిలుపుమేరకు బుధవారం రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, పెదకాకాని మండల సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ప్రధాని మోదీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తరువాత బిఎస్ఎన్ఎల్‌తో పాటు, పలు ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రైవేటీకరణ చేశారని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయా లని చూడటం అమానుషమన్నారు. ప్రైవేటీకరణ ఆలోచనను విరమించేంత వరకు పోరాటం కొనసాగించాలన్నారు. రెంటాల కుమారి, రామిశెట్టి శ్రీనివాస రావు, నారా ప్రసాదు, సిహెచ్ విజయలక్ష్మి, బుల్ల సురేష్, బుల్ల వీరయ్య, సొలస వెంకటేశ్వరరావు, బురదగుంట సాంబయ్య, వి శివయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం మండలం యర్రగుంట్లపాడు గ్రామంలో మంచినీటి బావి దిమ్మెలు పగుల కొట్టిన బావి పొటోలు కలవు.

బావి నిర్మాణ పనులు కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: గ్రామంలో మంచినీటి బావి నిర్మాణ పనులను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేశారని వైకాపా నాయకులు జొన్నలగడ్డ ప్రసాదు, కంభంపాటి రాంబాబుతో తదితర వైకాపా నాయకులు కలిసి బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో పురాతన పెద్దలు తవ్వించిన మంచినీటి బావి మరమ్మతులకు గురికావడంతో తాడికొండ వైసీపీ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ గడప గడపకు కార్యక్రమంలో గ్రామంలో ప్రజల సమస్యలను తెలుసుకొని స్పందించిన ఆయన తన సొంత ఖర్చులతో బావి మరమ్మతు పనులు చేపట్టారని గ్రామ నాయకులు తెలిపారు. గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రోత్సాహించకుండ కూల్చి వేతలకు పాల్పడే దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని తెలియ జేశారు. అదేవిధంగా గ్రామంలో కొంతమంది అగ్ర వర్ణాల వారు దళితులను చెట్ల వద్ద కూర్చోవద్దని చెప్తూ తమ కులస్తులను చిన్న చూపు చూస్తూ అవమాన పర్చే విధంగా మాట్లాడుతున్నారని గ్రామంలో దళిత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సైకోలుగా ప్రవర్తించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు విన్నవించుకున్నారు.

దేవాలయాల నిర్మాణానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-క్రోసూరు : శ్రీ వాణి ట్రస్ట్ తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులముల కాలనీలలో దేవాలయాలు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం చేయడంలో భాగంగా క్రోసూరు మండలంలోని ఐదు గ్రామాల్లో పలు దేవస్థానములను ఆయా గ్రామ ప్రజల సహాయ సహకారాలతో నిర్మిస్తారని క్రోసూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ముదిగొండ పూర్ణచంద్రరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం గుడిపాడు, శ్రీకృష్ణ దేవస్థానం హసనాబాద్, శ్రీ త్రిమూర్తులు దేవస్థానం నాగవరం, శ్రీ కోదండ రామాలయం ఊటుకూరు, శ్రీకృష్ణ దేవస్థానం అనంతవరం గ్రామాలలో దేవాలయానికి అవసరమైన ఐదు సెంట్ల స్థలమును పరిశీలించారన్నారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులముల కాలనీలలో శ్రీవాణి ట్రస్ట్ తిరుపతి వారు రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రజలలో భక్తిభావన పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. దేవాలయాలను నిర్మించదల్చుకున్న అన్ని అనుమతులతో కూడిన భూమి పత్రములు తీసుకొని కార్యాలయమునకు వస్తే సత్తెనపల్లి ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి దరఖాస్తులు పంపిస్తామని తెలిపారు.

పీఏల జీవితం ప్రజాసేవకే అంకితం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పీఏలు తమ వ్యక్తిగత, కుటుంబ అవసరాలను త్యాగం చేసి నిరంతరం ప్రజా ప్రతినిధుల వద్ద, ప్రజాసేవలోనే గడుపుతారని పీఏల రాష్ట్ర అధ్యక్షులు దర్శి వెంకటేశ్వరరావు అన్నారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఓఎస్డీలు, పీఎస్‌లు, అడిషనల్ పీఎస్‌లు, పీఏల రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు సాహితీ అకాడమీ నుంచి ఆంధ్రరత్న అవార్డు పొందిన జి.శ్రీకాంత్‌రెడ్డి ఓఎస్డీ డాక్టర్ ఎం. ప్రభాకర్‌కు ఘన సన్మానం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పీఏలు ఓర్పు, సహనం కలిగి ఉండాలని, అవసరాల కోసం వచ్చిన ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఈ వృత్తి చేపట్టిన పోలీసు, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఇంజినీరింగ్, స్త్రీ, శిశు సంక్షేమం, సోషల్ వెల్ఫేర్, వ్యవసాయం మొదలగు అన్ని రకాల డిపార్ట్‌మెంట్ల నందు అవగాహన కలిగిన వారే రాణిస్తారన్నారు. ఏపీ అసెంబ్లీ చీఫ్ మార్షల్ ఏడుకొండలు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పీఏలు, పీఎస్‌లు హాజరయ్యారు.

పేరేచర్లలో అడ్డగోలుగా అధిక లోడు లారీలు

విశాలాంధ్ర-మేడికొండూరు: మండల పరిధిలోని పేరిచర్ల జంక్షన్లో లారీలు అధికలోడుతో అడ్డగోలుగా తిరుగుతున్నాయి. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రాంతమైన పేరేచర్లలో అధికలోడు లారీలను చూసి బెంబేలెత్తిపోతున్నారు. పేరేచర్లలో 31 పైగా క్రషర్లు ఉన్నాయి. ఇందులో కొన్ని క్రషర్ల లారీలను అధిక లోడుతో నింపి కనీసం నిబంధనలు కూడా పాటించకుండా పెద్ద పెద్ద రాళ్లతో రోడ్లపైకి పంపుతూ ఉన్నారు. అలా వచ్చిన లారీల నుండి రాళ్ళు రోడ్లపై పడి ప్రయాణం చేసే వారికి ఇబ్బందిగా మారాయి. డస్ట్‌తో నింపిన లారీలపై భాగంలో వాటర్ స్ప్రే చేసి పట్టా కప్పి ఉంచాలన్న కనీస నిబంధనలు పాటించకుండా రోడ్లపై తిరుగుతున్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు రోడ్లపై పడ్డ రాళ్ళు, లారీల పైభాగం నుండి వచ్చే డస్ట్ వల్ల ద్విచక్ర వాహన దారులు జారీ కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇక్కడ అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి క్రషర్ల లారీలపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

6న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రొంపిచర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 6న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎండిఓ కె.మ్యాథ్యూబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని నెలకొన్న సమస్యలపై, ఇతర అంశాలపై సమీక్ష జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పారదర్శకంగా రీ సర్వే

విశాలాంధ్ర-యడ్లపాడు: జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా పథకంలో భాగంగా మండలంలో జరుగుతున్న రీ సర్వే పనులను పారదర్శకంగా నిర్వహించాలని సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్ అడిషనల్ డైరెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆదేశించారు. బుధవారం గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతుల సమక్షంలోనే హద్దురాళ్ళు పాతాలని స్పష్టం చేశారు. రైతులు అందుబాటులో లేకపోతే వారి తరుపున వారి ప్రతినిధుల సమక్షంలోనే రాళు పాతాలన్నారు. రైతులనుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి, రైతులకు ఎదురవుతున్న సమస్యలను, పరిష్కారాలను సమీక్షించారు. పల్నాడు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ నాగశేఖర్ మండలంలో హద్దురాళ్ళు ఏర్పాటు చేసిన శాతాన్ని ,వివరాలను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో రీసర్వే శాఖ రీజినల్ డి డి వెంకటేశ్వరరావు, నరసరావుపేట సర్వే డీ ఐ పార్థసారథి, తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు, మండల సర్వేయర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నన్నపనేని సుధ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గ వైఎస్ ఆర్సీపీ నాయకులు, వైఎస్ఆర్ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినుకొండ మాజీ సమన్వయకర్త డాక్టర్ నన్నపనేని సుధా జన్మదిన వేడుకలు పట్టణంలోని నరసరావుపేట రోడ్డు నందు గల మున్సిపల్ ఆఫీసు వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు ఇందులో భాగంగా దాదాపు 2 వేల మందికి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, నన్నపనేని అభిమానులు అలాగే వైయస్ఆర్ సేవా సంఘం సభ్యులు నాయకులు చింత. ఆదిరెడ్డి, వజ్రాల రాఘవరెడ్డి, గుమ్మ శ్రీకాంత్ రెడ్డి, ఎస్.రాజారెడ్డి, సత్తార్. శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, ప్రసాదు, వంకురి శివ నాగిరెడ్డి, గౌస్మొద్దీన్, భాష, (డ్రైవర్) పేరిరెడ్డి, నాగార్జున రెడ్డి, బెజ్జం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-ముప్పాళ్ల : అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సత్తెనపల్లి మాజీ శాసనసభ్యులు వైవీ ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నార్నెపాడులో అకాల వర్షాలతో తడిసిన వరి, మొక్కజొన్న, మిరప పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, నాయకులు రావిపాటి దేవేంద్రరావు, యలమంద తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర-ముప్పాళ్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షాలతో పంటల పరిస్థితిని మండలాధ్యక్షురాలు మారూరి పద్మావతి రామలింగారెడ్డి, జడ్పీటీసీ శిరిగిరి చంద్రకళ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శిరిగిరి గోపాలరెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వరెడ్డి, కృపారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిస్థితిపై సమీక్ష

విశాలాంధ్ర-ముప్పాళ్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాధికారులు, తహశీల్దార్ భవానీ పంటల పరిస్థితిని సమీక్షించి రైతులతో చర్చించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

నష్ట పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-విజయపురిసౌత్: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టీడీపీ గిరిజన నాయకుడు ఎం.దారునాయక్ డిమాండ్ చేశారు. బుధవారం విజయపురిసౌత్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. దారునాయక్ మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయినా ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, టీడీపీ సీనియర్ నాయకుడు గుండాల శ్రీనివాస్ యాదవ్, విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఆడెపు కోటయ్య, రమావత్ స్వామి నాయక్, జేవలా నాయక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం తగ్గించేలా అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో అకాలవర్షాలకు పంటలు దెబ్బతినకుండా వ్యవసాయ శాఖాధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించేలా తీసుకోవలసిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అకాలవర్షాల వలన దెబ్బతిన్న పంటలకు తీసుకోవలసిన చర్యలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుండి పాల్గొన్న సంయుక్త కలెక్టర్ రాజ కుమారి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను సక్రమంగా పరిష్కరించేలా జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖర రావు, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సాయినాథ కుమార్, పంచాయితీ రాజ్ ఎస్.ఈ బ్రహ్మయ్య తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

6, 7 తేదీల్లో 'టాటా ఐపీఎల్ ఫ్యాన్ పార్క్-2023'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని ఎల్ఈఎం స్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 6, 7 తేదీలలో బీసీసీఐ స్వయంగా మెగా డిజిటల్ స్క్రీన్‌పై లైవ్ మ్యాచ్‌లు స్క్రీనింగ్ చేయనుంది. దీని ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మాజీ క్రికెటర్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రతనిధి అన్నంరాజు సాయిరాం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ యావత్ భారతీయుల ఉమ్మడి మతం క్రికెట్ అని అప్పిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలోని భిన్న జాతులు, విభిన్న సంస్కృతుల మేలు కలయికగా ప్రఖ్యాతిగాంచిన భారత్ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఆయన క్రికెట్‌ను అభివర్ణించారు. అటువంటి క్రికెట్ పండుగకు మన గుంటూరు చక్కని వేదిక కాబోతుందని ఆయన తెలిపారు. ఆహ్వాన పత్రి క అందజేసిన వారిలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి ఉప్పులూరి రామశర్మ, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, జిల్లా ఎన్జీఓ సంఘం నేత సుకుమార్ తదితరులు ఉన్నారు.

ఎన్ని త్యాగాలు చేసైనా విశాఖ ఉక్కును కాపాడుకుంటాం

జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరంగా కాకుండా కాపాడుకుంటామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. వామపక్షాలు కార్మిక సంఘాల, లౌకిక వాద రాజకీయ పార్టీల పిలుపుమేరకు ప్రజాసంఘాలను కలుపుకొని బుధవారం వినుకొండ పట్టణంలోని శివయ్య స్థూపం సెంటర్‌లో జరిగిన రాస్తారోకోలో పాల్గొని ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా విశాఖ ఉక్కు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మద్దతుతో పోరాడుతూ దీక్షలు నిర్వహిస్తున్న విశాఖ నగరవాసులు, కార్మికులు ఉద్యోగులు, ప్రజలకు ఆయన సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాబోయే కాలంలో విశాఖ ఉక్కును నిలబెట్టుకోవడం కోసం ఎన్ని పోరాటాలు, త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ఆంధ్ర రాష్ట్రంలోనే నెలకొల్పాలని జరిగిన పోరాటంలో 32 మంది యువకుల బలిదానం, 73 మంది వామపక్ష, తదితరుల శాసనసభ్యుల రాజీనామాలతో అనేక దశల దీక్షలు ప్రాణత్యాగాలు పోరాటాల నేపథ్యంలో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా కార్పొరేట్ కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు అమ్ముకోవాలని చూడడాన్ని రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఈ ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోకపోతే రాష్ట్రంలో కేంద్ర పెద్దలు కాలు పెట్టదానికి కూడా సాహసించలేని ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ప్రత్యేక హెూదా ఇస్తామని నిండా ముంచిన నరేంద్ర మోడీని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని ప్రత్యేక హెూదా ఇవ్వకపోగా రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ ఉక్కును అమ్మితే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీస్తుంటే విభజన హామీలలో రావాల్సిన నిధులను ఇవ్వకుండా పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇవ్వకుండా విశాఖ రైల్వే జోన్ ఇవ్వకుండా కడప స్టీల్ ఫ్యాక్టరీకి నిధులు ఇవ్వకుండా 11 యూనివర్సిటీల ఏర్పాటుకు పునాదులే లేకుండా చేస్తూ, అదే కర్ణాటకలో ఎగువ భద్ర ప్రాజెక్టుకు అనుమతులిస్తూ జాతీయ హెూదా కల్పించి 5300 కోట్ల రూపాయల నిధులను కేటాయించిన కేంద్ర ప్రభుత్వ పెద్దల దుర్మార్గ చర్యలను ఆయన ఎండగట్టారు. ఈ పరిస్థితుల్లో దేశంలో 70 యేళ్లుగా ప్రజలు పన్నుల ద్వారా నిర్మించుకున్న అనేక ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రాజెక్టులు సంస్థలను ఎల్ఐసి, జిఐసి, బొగ్గు గనులు, బ్యాంకులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, నౌకాఫోర్టులు ఇలా అన్నింటిని ప్రైవేట్ పరం చేయటానికి పూనుకొని అంబానీ ఆదానీ లాంటి కోటీశ్వరులకు కారు చౌకగా నరేంద్ర మోడీ ఒప్పజెప్పే విధానాలను ఆయనకు వత్తాసు పలుకుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్మిక వ్యతిరేక ప్రైవేటీకరణ విధానాలపై తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈరోజు రాస్తారోకో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన విశాఖ ఉక్కు పరిశ్రమను 40వేల మంది కార్మికులు తన కుటుంబాలను పోషించుకుంటూ రాష్ట్రంలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పరం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని రాష్ట్రవ్యాప్తంగా యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు ఐక్యమై ఉధృతంగా పోరాటాలు చేసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము, ఎఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, సీపీఐ వినుకొండ, బొల్లాపల్లి నూజెండ్ల ఈపూరు మండల కార్యదర్శులు బూదాల సాగర్, యార్లగడ్డ చంద్ర శేఖర్ అజాద్, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, సూరే బ్రహ్మయ్య, ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సోమవరపు దావీదు, షేక్ మస్తాన్, కొప్పరపు మల్లికార్జున, సోడాల సాంబయ్య, ఎఐఎస్ఎఫ్ నాయకులు పులిపాటి శశి కుమార్, చీకటి ప్రకాష్, రంగస్వామి, ముస్తఫా, షేక్ సుభాని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల నాయకుల అరెస్ట్ హేయం

ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర-నరసరావుపేట : తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తున్న కార్మిక సంఘాల నాయకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమంగా అరెస్టు చేయటం హేయమైన చర్య అని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఉద్యమాలు చేస్తున్న కార్మిక సంఘాల నాయకులను పోలీసులు బుధవారం అక్రమంగా అరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా నరసరావుపేట పట్టణంలో ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి వైదన వెంకట్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు ముజాఫర్ అహ్మద్, గుంటూరు విజయ్ కుమార్, ఏ.గోపాల్, డి.శివ కుమారి, షేక్ సిలార్, హుస్సేన్‌లను అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న కార్మిక సంఘాల నాయకులను వెలుగూరి రాధాకృష్ణమూర్తి పరామర్శించారు. కార్మిక సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వెలుగూరి మాట్లాడుతూ విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అంటూ ఎన్నో పోరాటాలు చేసి, 32 మంది ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ప్రాణాలు త్యాగం చేసిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుంటామని, ఇందుకోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, గుండాల హర్ష, రాజు, షేక్ చిన్న జాను సైదా, వెంకయ్య, నాగేశ్వరరావు, బ్రహ్మం పాల్గొన్నారు.

రక్తంతో తడిచిన చొక్కా.. ప్రపంచ కార్మికులను మేల్కొల్పింది

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట నాములోని ప్రత్తిపాటి రోశయ్య కాలనీలో 137వ మేడే కార్యక్రమాన్ని సీపీఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ అరుణపతాకాన్ని పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నగరంలో వేలాది మంది కార్మికులు ప్రదర్శన చేస్తుండగా కాల్పులు జరిపారన్నారు. కార్మికుల రక్తంతో తడిసిన చొక్కా ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాగా మారిందని, నాటి నుంచి ప్రపంచ కార్మికులంతా మేడేగా జరుపుకుంటున్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినాక కార్మిక చట్టాలను తీసివేసి నాలుగు లేబర్ కోడ్‌లను అన్యాయం చేశారని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని అన్నారు. రోశయ్య కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు మీద ఉన్న అరుణపతాకాన్ని రోశయ్య కాలనీ సీపీఐ కార్యదర్శి గాలేషా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, కొమెర వెంకటరావు, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, సర్వయ్య, శాంతి, రామయ్య, కోటేశ్వరరావు, ఎడ్ల భాస్కర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ: 1959ఏప్రిల్ 28 నుంచి మే 3వ వరకు మొట్టమొదటి సరిగా ఢిల్లీలో సదస్సు నిర్వహించుకున్నామని, ఆ సదస్సుకు 11 రాష్ట్రాల నుంచి ప్రతి నిధులు హాజరయ్యారని అప్పుడే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందని అధ్యక్షుడిగా బాలరాజు సహాని, ప్రధాన కార్యదర్శిగా శారద మిత్రలను ఎన్నుకున్నారని, తదనంతరం 1961లో రెండో సదస్సు హైదరాబాద్‌లో జరిగిందని, 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేసి సాధించిన ఘనత ఏఐవైఎఫ్‌దే అని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు అన్నారు. ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం బుదాల సాగర్ బాబు అధ్యక్షతన జరిగిన ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆనాటి నుంచి ఈనాటి వరకు ఏఐవైఎఫ్ రాజీలేని పోరాటం చేస్తున్నదని, భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్యంతో పాటు, ఉపాధి కల్పించాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. అవినీతి అంతం - ఏఐవైఎఫ్ పంతం అనే నినాదంతో సర్దార్ భగత్ సింగ్,చేగువేరా ఆశయ సాధన కోసం నిరంతరం ఏఐవైఎఫ్ కృషి చేస్తున్నదని తెలిపారు. ఇప్పటి పాలకులు స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను మరిచిపోయి, వారి జీవిత చరిత్రలను వక్రీకరిస్తున్నారని వాటిని తిప్పి కొట్టవల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ప్రధానంగా నిరుద్యోగ యువతను మోసం చేసిన మోదీ, జగన్ ప్రభుత్వాలను సాగనంపాలని ఆయన పిలుపుని చ్చారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరుగుతుందనీ, పాలకుల స్వార్థప్రయోజానాలకోసం యువతను పక్కదారి పట్టిస్తూ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇస్తూ ఇచ్చిన హామీలు ఏవి అమలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని, విద్యార్థుల బలిదానంతో లెఫ్ట్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీల పదవి త్యాగంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయడానికి తీవ్ర మైన ప్రయత్నాలు చేస్తుంటే, రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నోరు మెదపక పోవడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం తమ కార్యకర్తలుకు కార్పొరేషన్ తదితర నామినేటెడ్ పదవుల ద్వారా పదవులు ఇచ్చి రాజకీయ నిరుద్యోగ సమస్య తీర్చింది తప్ప, మిగిలిన ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదనీ, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వాల తీరు మారకపోతే రాబోయే ఎన్నికల్లో పాలకులకు నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం పల్నాడు జిల్లా కన్వీనర్‌గా షేక్ సుభాని, కో కన్వీనర్‌గా బూదాల సాగర్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, సీపీఐ ఏరియా కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, సి.పి.సి నాయకులు పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.సుబ్బారావు, మాచర్ల ఏ. ఐ. వై. యాప్ కార్యదర్శి నర్రా రంగ స్వామి, చిలకలూరిపేట ఏఐవైఎఫ్ నాయకులు సుభాని, ఏ. ఐ.యస్.యాప్ వినుకొండ ఏరియా అధ్యక్ష కార్యదర్శి ప్రకాష్, పులిపాటి శశి, మార్క్ బత్తుల రామంజి,అనిల్, జి.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సత్వరం పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ పథకాలను సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్. ఆర్. శంకరన్ హాల్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి రెవెన్యూ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజన్ అధికారులు, తహశీల్దార్ల తో రెవిన్యూ అంశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ బుధవారం అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరు పై ఆరా తీశారు. రీ సర్వే పనులు, భూములకు హద్దురాళ్ళు వేయడం, స్పందన సమస్యల పరిష్కారం, ముటేషన్స్ సర్వీసులు, భూ సేకరణ కార్యక్రమం, ఎన్నికలకు సంబంధించి ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం, మార్పులు, చేర్పులు, ఓటర్ కార్డు బదిలీలు, అటవీ శాఖ భూములు గుర్తింపు, లబ్ధి దారులు చేసుకున్న దరఖాస్తులు, భూ పంపిణీ కి కున్న చర్యలు, జిల్లా వ్యాప్తంగా వయోవృద్ధుల చట్టం అమలు చేస్తున్న తీరు, ప్రభుత్వం అందిస్తున్న సహకారం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షలో చర్చించారు.

ఎమ్మెల్యేకు వరికపూడిసెల నిర్మాణ సాధన కమిటీ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-వినుకొండ: పల్నాటి ప్రాంత వాసుల 7 దశాబ్దాల కల, అతిపెద్ద నీటి ప్రాజెక్టు వరికెపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో కీలక ఘట్టం అయిన వైల్డ్ లైఫ్ (వన్య ప్రాణుల) అనుమతులకు క్లియరెన్స్‌లను కేంద్రం ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి.. క్లియరెన్స్‌లు పొందటానికి రాష్ట్రం ప్రభుత్వం నుండి పంపిన నివేదికలను కేంద్రం పరిశీలించి.. నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ నుండి అనుమతులను జారీ చేసినట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంకి సంబంధించిన ఈ అనుమతులు రావటం ఎంతో సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం లో మాచర్ల శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి కూడా ఎంతో కృషి చేశారు. అలాగే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకు వెళ్ళేందుకు అటవీ శాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు కృషి అనిర్వచనీయం. ఈ ప్రాజెక్టు ద్వారా మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లోని, వెల్దుర్తి, దుర్గి, బోల్లాపల్లి మండలాల్లో,, మొత్తం 50%--%70వేల ఎకరాలకు సాగునీరు, 4.5లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెల్దుర్తి మండలంలోని, గంగలకుంట సమీపంలో నల్లమడ అటవీ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగాల్సి ఉందని ఎమ్మెల్యే బొల్లా అన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-నరసరావుపేట : ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని నరసరావుపేట పట్టణంలో ఏఐవైఎఫ్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయం వద్ద యువజన సమైక్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం సమైక్య నాయకులు గుండాల హర్ష మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలని, విద్య వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను నెలకొల్పాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. రానున్న కాలంలో నిరుద్యోగ సమస్యపైన, యువజన హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. అఖిల భారత యువజన సమైక్యకు యువజన సమస్యలపైన ఎన్నో పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు యు.రాజు, మణికంఠ, చిన్న, ఏఐవైఎఫ్ మాజీ కార్యదర్శి వైదన వెంకట్, ఎస్కే చిన్న జాను సైదా, గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రైమోటార్ సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి: మాచర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు దుర్గి మండలం కోలగుట్ల గ్రామానికి చెందిన వికలాంగుడు చిట్టేటి వెంకటేశ్వర్లుకు బుధవారం ట్రైమోటార్ సైకిల్ ను ఎమ్మెల్యే పిన్నెలి రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఇన్చార్జ్ ఎంపీడీవో. పి.శివప్రసాద్, ఈఓఆర్డి జీఎల్ఎన్ గుప్తా, సీనియర్ అసిస్టెంట్ రాజు, సెక్రటరీ శివశంకర్ పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పోరాటాల పురిటి గడ్డ వేలూరు గ్రామంలో సీపీఐ, ముఠా వర్కర్స్ యూనియన్, తాపీ వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో మేడే పండుగను ఘనంగా నిర్వహించారు. వేలూరు గ్రామ లెనిన్ యూనిట్ కార్యదర్శి కామ్రేడ్ బొంతా భగత్ సింగ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ముందుగా అమరజీవి కామ్రేడ్ బొంతా దానియేలు స్మారక స్థూపానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కందిమళ్ళ వెంకటేశ్వర్లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఠా వర్కర్స్ యూనియన్ ఎర్రజెండాను సీనియర్ కామ్రేడ్ తంగిరాల కృపయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కామ్రేడ్ నాగభైరు రామసుబ్బాయమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీకి గుండెకాయ లాంటి వేలూరు గ్రామంలో ప్రతి సంవత్సరం మేడే వేడుకలు నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా వేలూరు గ్రామంలో ఎర్ర జెండా రెపరెపలాడుతోందని అన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తి గ్రామంలోని ప్రతి కామ్రేడ్ గుండెల్లో దాగి ఉందని ఆమె ఉద్విగ్నంగా మాట్లాడారు. కార్మికులు కర్షకుల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే క్రమంలో వేలూరు గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు ముందు భాగాన నిలబడి ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షులు పేలూరి రామారావు, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు సురభి రాజు, నాయుడు శివకుమార్, యంపరాల సత్యం, లెనిన్ యూనిట్ పార్టీ సహాయ కార్యదర్శి బొంతా చైతన్య, షేక్ హోటల్ మస్తాన్, వాసిమళ్ళ దేవరాజు, సీపీఐ నాయకులు బొంతా ధనరాజ్, బొంతా కోటి, ఈపూరి చంటి, షేక్ గౌస్, బొంత రాజారావు, బొంత శేషయ్య, బొంత భాగ్యరావు, రాంకూరి ఆదాం, బొంత నాసర్, సురభి గుండమ్మ, బొంత జేమ్స్, బొంత వినయ్ కుమార్, బొంత ట్రాక్టర్ నాగరాజు, తంగిరాల జీవరత్నం, పావులూరి వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి మాజీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి బొంతా జీవరత్నం, బొంత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు సీహెచ్‌సీలో అరుదైన శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-పెదకూరపాడు : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అరుదైన శస్త్రచికిత్సను చేసినట్లు సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవి వర్మ తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్ చేయుటకు అనుమతి వచ్చిందని తెలిపారు. పెదకూరపాడు గ్రామానికి చెందిన పఠాన్ మహబూబ్ సుభాని(50) పది సంవత్సరాల క్రితం హార్ట్‌కు స్టంట్ వేశారు. గత రెండు సంవత్సరాల నుంచి వరబీజం సమస్యతో బాధపడుతూ గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలలలో వరబీజం ఆపరేషన్ చేయించుకొనుటకు వైద్యులను సంప్రదించాడు కానీ గుండెకు స్టంట్ వేయడం వలన ప్రైవేట్ వైద్యులు ఎవరు కూడా సాహసించలేదు. కానీ పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలోని బృందం ఆరోగ్యశ్రీ ద్వారా పఠాన్ మహబూబ్ సుభానికి వరభీజం సర్జరీ చేసి 3.5 కిలోల తొలగించారని డాక్టర్ రవి వర్మ తెలిపారు. సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం పేషెంట్ పఠాన్ మహబూబ్ సుభానికి డిశ్చార్జ్ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి వర్మ మాట్లాడుతూ పరిసర గ్రామ ప్రజలు సామాజిక వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని విభాగాలకు వైద్యులు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి లత, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ధీరజ్ కుమార్, డాక్టర్ సాయి శ్రీనివాసరావు, డాక్టర్ రమేష్, డాక్టర్ జాన్ కోషి, ఆరోగ్య మిత్ర మాధవి లత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో

విశాలాంధ్ర-పెదకూర పాడు: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం నియోజవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సిపిఐ, ఏఐటియూసీ ఆధ్వర్యంలో కాలచక్రం రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగ నియోజవర్గ ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు, సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాస రావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మరిన్ని పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తేల ప్రసాదు, సుధాకర్, యాకోబు, నాగేశ్వర్రావు, సిపిఐ నాయకులు ఏడుకొండలు, రత్న రాజు, శేఖర్, యెహోవాను, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన

విశాలాంధ్ర-మేడికొండూరు: మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి పడుతున్న ఆకాల వర్షాల వల్ల దెబ్బతిన్న కల్లాల మీద ఉన్న మిర్చి పంటను మంగళవారం జనసేన పార్టీ పిఏసి సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలు వల్ల నష్టపోయిన రైతు కుటుంబాలను పరామర్శించడానికి జనసేన పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. అకాల వర్షాలు వల్ల తడిసి పాడైపోయిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే హుస్సేన్ కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపురం బంగ్లా సెంటర్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం 32 మంది ప్రాణత్యాగం చేసి రాష్ట్రంలో ఉన్న సీపీఐ, సీపీఎం ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసి అనేక ఉద్యమాల ద్వారా సాధించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోదీ ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని, దీనికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు అందరూ ఎంపీలు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు వేముల వెంకటరెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, ప్రత్తిపాటి వెంకట నాగరాజు, తెలనాకుల సత్యనారాయణ, ఎడ్ల భాస్కర్, శ్రీరాములు, రాజశేఖర్, అన్నపరెడ్డి సత్యం, రామయ్య, జె.శ్రీనివాసరావు, పిచ్చయ్య, మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి ఎం.శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, జానీ, గాలిషా, శాంతి, బి.సైదమ్మ బేగం తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు సంతమాగులూరు సిఐ బి.ప్రభాకర్ అన్నారు. ఆదివారం సంతమాగులూరు సర్కిల్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన బుధవారం బల్లికురవ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్సై వేమనకు సూచించారు. అనంతరం బల్లికురవ నాలుగు రోడ్ల కుడలిలో ప్రజలతో సరదాగా కాసేపు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సహకరించుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

పోలీసులకు టోపి,కళ్లజోళ్లు అందజేత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పెరుగుతున్న వేసవి వేడిమి నుండి ట్రాఫిక్ పోలీసులుకు ఉపశమనానికి హ్యాట్, కూలింగ్ గ్లాసెస్‌ను పట్టణ సిఐ. పి కృష్ణయ్య సొంత ఖర్చుతో పంపిణీ చేశారు. బుధవారం ఈ కార్యక్రమంలో ట్రాపిక్ యస్ఐ ఎస్ ఐ.సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ విక్టర్, మాణిక్యరావు, వెంకటేశ్వంరావు పాల్గొన్నారు.

ఘనంగా భగళాముఖి అమ్మవారి తిరునాళ్ల

విశాలాంధ్ర - పిట్టలవాని పాలెం : చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భగళాముఖి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవము బుధవారం నుండి ఘనంగా ప్రారంభమైన సందర్భంగా మొదటిరోజు అమ్మవారికి అఖండ జ్యోతితో పూజా కార్యక్రమాలను ప్రారంభించి అమ్మవారికి పంచామృత అభిషేకం జరిపి వారాహి మహాదేవిగా అలంకారం అలంకరించారు. తొలి రోజు చందోలు నుండి అమ్మవారికి పసుపు కుంకుమలతో చీరలు సమర్పణ చేశారు. పెనుగొండ బాలకృష్ణమూర్తి దంపతులు అఖండ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని ధర్మ మండల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ఆలయ ఈవో జీ.నరసింహమూర్తి తెలియజేశారు.

రాహుల్ గాంధీకి మద్దతుగా పోస్టు కార్డు ఉద్యమం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన నేతపై అనర్హత వేటు వేయడం దుర్మార్గపు చర్య అని యువజన కాంగ్రెస్ నాయకులు సందీప్ పేర్కొన్నారు. బుధవారం జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ పోస్టు కార్డ్ ఉద్యమాన్ని స్థానిక ఏ బి యం హై స్కూల్ నందు ప్రారంభించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, జోనల్ ఇంచార్జ్ తోడేటి సందీప్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా మోడీల సంబంధం గురించి ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రశ్నించిన 609వ స్థానంలో ఉన్నదాని ఎనిమిదేళ్లలో రెండవ స్థానానికి ఎలా వచ్చారని, అదాని గ్రూప్స్ నుంచి బిజెపికి ఎంత ఫండింగ్ వచ్చిందని, మోడీ విదేశీపరులు పర్యటనలు ముగించిన వెంటనే ఏలాంటి ప్రాజెక్టు అదాని గ్రూప్కు వచ్చినయని ప్రశ్నించారు అని అన్నారు. అదేవిధంగా పార్లమెంటు ఇంచార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బట్టు శ్రీకాంత్ మాట్లాడుతూ 340 కేసులు ఉండి మల్లయోధుడులను లైంగిక వేధింపులు చేసిన అతనిపై అనర్హ వేటు వేయలేని బిజెపి నిజాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ పై ఎలా అనర్హత వేటు వేస్తారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోనల్ ఇన్చార్జ్ తోడేటి సందీప్ ఐశ్వర్ , యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పార్లమెంట్ ఇంచార్జ్ బట్టు శ్రీకాంత్ , జిల్లా సెక్రెటరీ శీలం సాగర్, దొనేపుడి రవి, కే మత్తయ్య, కట్టా లాజర్, డి జెపన్య తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడికి సన్మానం

విశాలాంధ్ర - మార్టూరు : ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ0 సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు (25 సంవత్సరాలు) రోటరీసెక్రటరీ కుర్ర వెంకట రామయ్యను ఘనంగా సన్మానించారు. నక్క బొక్కలపాడు గ్రామంలో 40 మందికి కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా యూత్ చైర్మన్ రావి అంకమ్మ చౌదరి ఎలక్ట్ సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, చెరుకూరి నాగేశ్వరరావు చింతల సుబ్బారావు మాస్టారు గ్రామ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ సహించేది లేదు..

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్
- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో

విశాలాంధ్ర - బాపట్ల : బలిదానాలు నిర్బంధాలు ఆందోళనలు త్యాగలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రవేటీకరణ చేస్తే సహించేదిలేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తెలిపారు. జిల్లా కేంద్రంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సీపీఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్, సీపీఎం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ నుండి త్రప్వకాలవ వద్ద ఉన్నా అబ్దుల్ కలాం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రవేటీకరణ చేయొద్దంటూ నినాదాలు చేశారు. అనంతరం తప్వకాలువ బ్రిడ్జి మీద వామపక్ష నాయకులు రాస్తోరోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32 మంది బలిదానాలతో కార్మికుల నిర్బంధాలు ఆందోళనలతో పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ జరగనివ్వమని తెలిపారు. విశాఖ ప్రవేటీకరణ చేయాలని చూస్తే ఎంతటి ఉద్యమాలకైనా వెనకాడమని చెప్పారు. గత 800 రోజుల నుండి విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కార్మికులు ఉద్యమం చేస్తున్న ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిడిపి నోరు మెదపటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి విభజన హామీలు అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏకైక పెద్ద పరిశ్రమ విశాఖ ఉక్కును మరింత సామర్థ్యంతో నడపాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రైవేటికరణ చేస్తామని లేదంటే అమ్మేస్తామని ఎవరు కొనకపోతే మూసేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ కరోనా సమయంలో రాష్ట్ర ప్రజలకు, పక్క రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఆక్సిజన్ సరఫరా చేసి ప్రజల ప్రాణాలను కాపాడిన విశాఖ ఉక్కు పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేయనీయబోమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ తెలుగుదేశం, వైసీపీలు ద్వంద వైఖరిని అవలంబిస్తూ ప్రజలను మభ్యపెట్టే ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పఠాన్ రాజేష్ మాట్లాడుతూ అనేక త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కును బీజేపీ ప్రభుత్వం తెగ నమ్మడానికి సిద్ధమైందని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే అన్ని పార్టీలకు పూర్తి మద్దతునిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా, బాపట్ల నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శి సన్నమూరి శ్రీనివాసరావు, మామిడి బత్తులఅశోక్, జిలాని, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుదే రాజారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి, శీలం సాగర్, సిపిఐ, ఏఐటియుసి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్రవేటికరణ వ్యతిరేకిస్తూ రాస్తారోకో

విశాలాంధ్ర - రేపల్లె : విశాఖ స్టీల్ ప్రవేటికరణని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష రాజకీయ పార్టీలు టీడీపీ, సీపీఎం, సీపీఐ, జనసేన, జైభీమ్, సీపీఐ(ఎం ఎల్) పార్టీల నాయ కులు పట్టణంలోని బస్ స్టాండ్ సెంటర్లో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కుఆంధ్రుల హక్కు అని, కేంద్రప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఈ రాస్తారోకోలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పి.నాగాంజనేయులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, టిడిపి నాయకులు జివి. నాగేశ్వర రావు, జనసేన పట్టణ అధ్య క్షులు ఆర్.మహేష్, సీపీఐ (ఎంఎల్) నాయకులు ఏం. శోభరాణి, జైభీమ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా నాయకులు పి.సుబ్బారావు మట్లాడుతూ మూడు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ ఉక్కు పరిశ్రమను బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు 9వేల కోట్లకు అమ్మాలని చేసిన నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 30 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పించే నవరత్న హోదా కలిగిన విశాఖ ఉక్కుని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ కానివ్వమని ప్రతిజ్ఞ చేశారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రజల సంపదతో నిర్మించుకున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ నకిలీ దేశభక్తిని ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూసే చదువుకున్న నిరుద్యోగులకు ఈ ప్రైవేటీకరణ విధానం శాపంగా మారిందన్నారు. ఈ చర్యపై రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడకపోవడం దారుణమన్నారు. ప్రైవేటీకరణను ఆపేందుకు రాష్ట్రం బీజేపీ నాయకులకు నోరు లేదా అని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రానికి హోదా ఇవ్వకుండా, కొత్త పరిశ్రమలు ఏర్పడకుండా అడుపడింది కూడా బీజేపీయే అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న అధికారపార్టీ అఖిలపక్ష పార్టీలను కలుపుకుని విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయకుండా కేంద్రంలో బిజెపితో గట్టిగా పోరాడటానికి సిద్ధం కావాలని అన్నారు. విశాఖ స్టీల్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగటం కోసం జరిగే పోరాటాలలో ప్రజలందరూ ఐక్యంగా రావాలని పిలుపునిచ్చారు. అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ఏఐటీయూసి, సీఐటీయూ నాయకులు జి.బాలాజీ, జి.రామారావు, డి.శంకర్, డి.రమేష్ రాంజీ, బి.మల్లి, ఏం.ఈశ్వరరావు, ఏం.ప్రసాద్ కె.ఆస్విరాదం, ఎస్.శివశంకర్, వై.నవీన్ తదితరుల పాల్గొన్నారు.

ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్

విశాలాంధ్ర - చీరాల : ఎందరో త్యాగమూర్తుల ఉద్యమాల ఫలితంగా విశాఖ ఉక్కు సాధించుకున్నామని ఆ హక్కును బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని, ఆంధ్రుల హక్కు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకునేందుకు అందరూ నడుంబిగించాలని సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు అన్నారు. బుధవారం విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై చీరాల ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో విశాఖ స్టీల్ ప్లాంట్ పర్యవేక్షణ కమిటీ చీరాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్మిక సంఘాలు సిఐటియు, రాజకీయ పార్టీలు సీపీఐ, సిపిఎం, టిడిపి, జనసేన, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు మాట్లాడుతూ విదేశీ కంపెనీకు ఫోస్కోకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కారు చౌకగా అప్పజెప్పిన కేంద్ర బిజెపి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు ఈ పాటికే రెండుసార్లు బంద్ నిర్వహించారని రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా అన్ని రాజకీయ పార్టీలు తీర్మానాలు చేసినప్పటికి కేంద్రం పెడచెవిన పెట్టడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వసంతరావు, సిపిఎం నాయకులు ఎం బాబురావు,కొండయ్య,సిపిఐ నాయకులు ఎం వెంకట్రావు టిడిపి నాయకులు గజవల్లి శ్రీనివాసరావు,కౌతరపు జనార్ధన్,జనసేన నాయకులు జశివరాం ప్రసాద్, అన్నవరం దిలీప్ కుమార్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ హలీం,బి వెంకటేశ్వర్లు,డి నారపరెడ్డి,డి సుబ్బారావు,అయ్యప్పరెడ్డి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల పట్ల రైతులు ధాన్యాలను సంరక్షించుకోవాలని మండల వ్యవసాయ అధికారి టీ బాలాజీ గంగాధర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంట నూర్పిడిచేపట్టిన రైతులు తమ ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించు కోవాలన్నారు. కుదరని పక్షంలో ధాన్యంపై టార్పాలిన్ పట్టాలను కప్పుకోవాలన్నారు. వీలు అవ్వకపోతే దానం తడిసిన పక్షంలో అలాంటి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

డామిట్.. కథ అడ్డం తిరిగింది

- హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం
- సమర్థవంతంగా దర్యాప్తు చేసి హత్యగా నిర్ధారించిన పోలీసులు
- మీడియాతో ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ధాన్యం వ్యాపారంలో పెట్టిన నగదు తిరిగి ఇవ్వక పోవటంతో హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసి పోలీసుల దర్యాప్తులో దొరికిపోయి కటకటాలుపాలైన సంఘటన జిల్లాలోని అద్దంకిలో చోటు చేసుకుంది. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్యకు గల కారణాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పల్నాడు జిల్లా వినుకొండ మండలం ఏనుగుపాలెంకు చెందిన ఓరుగంటిస్వామి అదే గ్రామానికి చెందిన దావులూరి రాంబాబు ఇరువురు స్నేహితులు కావటంతో వినుకొండ గోకనకొండ గ్రామంలో రైస్ మిల్లును అద్దెకు తీసుకుని వ్యాపారం ప్రారంభించారన్నారు. దావులూరి రాంబాబు ధాన్యం కొనుగోలు చేసేందుకు ఓరుగంటి స్వామికి రూ.1లక్ష నగదు ధాన్యం రవాణా కోసం ట్రక్కు ఆటోను కూడా ఓరుగంటిస్వామి పేరు మీద కొనుగోలు చేశాడనన్నారు. మిల్లు ప్రారంభించిన 20 రోజులకు ఓరుగంటి స్వామి ఆనారోగ్యంతో ఇంటికి వెళ్లిపోయి లక్ష నగదును తన స్వంత అవసరాల కోసం మృతుడు వాడుకున్నట్లు తెలిపారు. మృతుడు ఓరుగంటి స్వామి ఆరోగ్యం నుంచి కోలుకున్న తరువాత తన నగదు ఇవ్వాలని దావులూరి రాంబాబు ఓరుగంటిస్వామిని పలుమార్లు అడిగిన కాలయాపన చేస్తుండటంతో డబ్బులు ఎలాగైన తీసుకోవాలని లేదా హత్య చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 8వ తేదీన స్వామికి ఫోన్ చేసి అడుగగా డబ్బులు ఎప్పుడు ఇచ్చేది రేపు చెపుతానని చెప్పి అదే రోజు సాయంత్రం ఫోన్ చేసి డబ్బులు అందలేదని చెప్పటంతో స్వామిపై కోపం పెంచుకున్న రాంబాబు సరదాగా బిర్యాని తిందాం అద్దంకి రా అని పిలిచి బిరియాని తీసుకుని అద్దంకి మేదరమెట్ల రోడ్‌లోని నల్లవాగు బ్రిడ్జి దాటిని తరువాత నిర్మానుషంగా ఉన్న ప్రదేశంలో ఇద్దరూ తెచ్చుకున్న బిర్యానీ తిన్నారన్నారు. అనంతరం రాంబాబు ఓరుగంటిస్వామిని డబ్బులు ఇవ్వమని గట్టిగా అడగటంతో నా దగ్గర డబ్బులు ఇప్పుడు లేవు ఇచ్చినప్పుడు తీసుకో అని స్వామి కోపంగా చెప్పటంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగిందన్నారు. దీంతో వీరస్వామి తన బైకు ఎక్కి వెళుతున్న క్రమంలో రాంబాబు తన ఆటోతో బలంగా స్వామిని ఢీకొట్టాడన్నారు. స్వామి సోదరుడు శ్రీనివాసరావు ఇచ్చిన పిర్యాదు మేరకు తొలుత రోడ్డు ప్రమాదంలో మృతిగా కేసు నమోదు చేయగా పోలీసుల విచారణలో హత్యగా ధృవీకరణకావటంతో రాంబాబుపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన హత్య కేసును సమర్థవంతముగా దర్యాప్తు చేసి హత్య గావించబడినట్లు నిర్ధారించి ముద్దాయిని అరెస్ట్ చేసిన అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ఎం.రోశయ్య, అద్దంకి ఎస్ఐ సమందర్వలి, హెడ్ కానిస్టేబుల్ జీ.అంజమ్మరావు, కానిస్టేబుల్ వై.వి.సాగర్ బాబులను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

పథకాలు అర్హులకు అందేలా చూడాలి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎంపీపి చిన్న పోతుల హరిబాబు పేర్కొన్నారు. బుధవారం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ హరిబాబు మాట్లాడుతూ గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంలో అధికారులు శ్రద్ధ చూపాలని ముఖ్యంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఎస్సీ ,ఎస్టీలకు స్మశాన వాటిక లకు స్థల సేకరణ, పాఠశాలలో నాడు-నేడు పనులు, గడపగడపకు మన ప్రభుత్వం మంజూరు చేసిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీపి హరిబాబు సూచించారు. ఎంపీడీవో రాధా కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో వేసవికాలంలో మంచి నీటి ఎద్దడి లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా గ్రామాల్లో మెరుగైన పారిశుద్యం కోసం అందరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి సునీతకు లేదు

విశాలాంధ్ర - చీరాల : కరీంనగర్ నుంచి చీరాలకు రప్పించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి, ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను ఎమ్మెల్సీ పోతుల సునీత తగలబెట్టడం సిగ్గుచేటు అని తెలుగుదేశం నాయకులు రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు కొండ్రు శ్రీనివాసరావు అన్నారు. రామకృష్ణపురంలో తెలుగుదేశం నాయకులు బాలవెంకటేశ్వర్లు గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కొండ్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాలలోకి వచ్చాక బీసీలకు న్యాయం జరిగిందని, పోతుల సునీతకు కూడా బీసీ మహిళనే తెలుగుదేశం అవకాశం కల్పించిందని అన్నారు. చీరాలలో జరుగుతున్న చేనేత దీక్షలు పోతుల సునీతకు కనబడలేదా చేనేతల అభివృద్ధి కోరుకుంటే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి చేనేత సమస్యలు పరిష్కరించాలని, దిష్టిబొమ్మలు తగలబెట్టడం అభివృద్ధి కాదని పోతుల సునీత గ్రహించాలని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీలకు ఎం చేశారో చెప్పాలని, బీసీ కార్పొరేషన్ నిధులు ఎంతమంది బీసీలకు పంచారో ఆలోచించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దామర్ల మనోహర్, బాల వెంకటేశ్వర్లు, కూరపాటి శంకర్, జంజనం వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ శాశ్వత భవనాలకు సహకరించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో గ్రంథాలయాల శాశ్వత భవనాలు నిర్మాణం పనులను త్వరలోనే పూర్తి చేసేందుకు సహకరించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బత్తుల దేవానంద్ మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతిని కోరారు. కోనను బుధవారం బత్తుల మర్యాదపూర్వకంగా కలసి దృశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో గ్రంథాలయం కొరకు 8 సెంట్ల స్థలములో శంకుస్థాపన సుమారుగా 6 సంవత్సరముల క్రితం జరిగినప్పటికీ శాశ్వత భవనాల నిర్మాణం పనులకు సహకరించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతిని కోరినట్లు మీడియాకు తెలియజేశారు. ఈతేరులో కూడా గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.25 లక్షలు, బాపట్లకు కోటి రూపాయిలు సియాఫ్‌యమ్‌యస్ లాగిన్‌లో ఉన్నందున ఉన్నతాధికారులతో సమీక్షించి నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలని కోనాను కోరామన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె ఝాన్సి లక్ష్మి, బాపట్ల గ్రంథాలయ అధికారి ఏ.శివాజీ గణేషన్,హ్రశాత్ కుమార్ పాల్గొన్నారు.

టైటాన్స్ బ్యాచ్ మిత్రులు సాయం అందజేత

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988-89 పదవ తరగతి టైటాన్స్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఇటీవల నిజాంపట్నంలో ఘనంగా నిర్వహించారు. అప్పుడు జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి కొన్ని అనివార్య కారణాల వలన రాలేక పోయిన నాటి ఉపాధ్యాయులు పూర్ణచంద్ర శాస్త్రి దంపతులకు బుధవారం టైటాన్స్ బ్యాచ్ మిత్రులు కలిసి వారికి నూతన వస్త్రాలు అందజేశారు. అలాగే టైటాన్స్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులైన పేర్లి బాబావలి, నాయుడు నాగార్జున, గూడపాటి శ్రీనివాసరావులు దురదృష్టవశాత్తు అనారోగ్య కారణాల వలన మరణించడంతో వారి ధర్మపత్ని మణుల కుటుంబాలకు రూ.5 వేలతో పాటు నూతన వస్త్రాలను అందజేశారు. తమకు టైటాన్స్ బ్యాచ్ మిత్రులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా టైటాన్స్ బ్యాచ్ మిత్రులు మాట్లాడుతూ మున్ముందు గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాదం వాసుదేవ, నర్రా నాగేశ్వరరావు, అబ్దుల్ సలీం, కొత్వాల్ మౌలాలి, మోపిదేవి నాగరాజు, నర్రా సుబ్బయ్య, గీతా వాణీ, సరళ కుమార్, నజీర్, రాఘవ, రాజా, ఈసూబ్, శివ ప్రకాష్, అనిల్ ప్రభాకర్, నిజాంపట్నం మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను వేధిస్తున్న వడ్డీ వ్యాపారి

- అసలుకు రెండు రెట్లు చెల్లించినా ఇంకా ఇవ్వాలంటూ కేసులు
- రెల్లి కాలనీవాసులను పీడిస్తున్న పిట్ల శ్రీనివాసరావు?

విశాలాంధ్ర - రేపల్లె : పారిశుధ్య కార్మికుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వడ్డీ వ్యాపారులు అసలకు రెండురెట్లు కట్టినా ఇంకా ఇవ్వాలంటూ చెక్ బౌన్స్ కేసులు వేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. బాపట్లకు చెందిన పిట్ల శ్రీనివాసరావు చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఉద్యోగులపైన జిల్లాకు ఒక చెక్కు చొప్పున బౌన్స్ చేస్తూ ఆర్థికంగా, మానసికంగా వేధింపులకు పాల్పడుతున్నాడు. ఇతని వేధింపులకు ఎందరో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. రేపల్లె పురపాలకసంఘంలో పారిశుధ్య కార్మికునిగా జీవనం సాగిస్తున్న రెల్లి కులానికి చెందిన ముత్యాల లక్ష్మణరావు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తమ కుటుంబ ఖర్చుల నిమిత్తం ది.20-04-2014న బాపట్లకు చెందిన పిట్ల శ్రీనివాసరావు అనే వడ్డీ వ్యాపారీ వద్ద రూ.65000 అప్పుగా తీసుకున్నాడు. ఆ సమయంలో సదరు వడ్డీ వ్యాపారికి 11 ఖాళీ ప్రాంసరీ నోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన 7 ఖాళీ ఆన్‌లైన్ చెక్కులను, బ్యాంకు ఏటిఎం కార్డును ఇచ్చారు. గ్యారెంటీగా అతని అల్లుడు యర్రంశెట్టి వేంకటేశ్వరరావు, భార్య ముత్యాల గృహలక్ష్మి కి చెందిన ఎస్‌బిఐ బ్యాంకు ఖాళీ చెక్కులు రెండు, ఖాళీ ప్రామిసరి నోటులు ఇచ్చారు. అప్పటి నుండి పిట్ల శ్రీనివాసరావు ప్రతి నెల లక్ష్మణరావు అకౌంట్ నుండి రూ.36000 డ్రా చేసుకునేవాడని తెలిపాడు. ఇలా డబ్బులు డ్రా చేసుకుంటూ సుమారు లక్ష్మణరావు తీసుకున్న రూ.6,50,000కు పిట్ల శ్రీనివాసరావుకు రూ.11 లక్షలు చెల్లించాడు. ఇక చెల్లించలేనని పలుమార్లు శ్రీనివాసరావును వేడుకున్న కనికరించలేదన్నారు. పిట్ల శ్రీనివాసరావు తన కుటుంబంపై కక్షకట్టి ఈ విధంగా మమ్ములను రోడ్డున పడవేశారని, డబ్బులు చెల్లించక పోతే చంపుతామని బెదిరిస్తున్నారని లక్ష్మణ రావు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు.

గడువులోగా అర్జీలు పరిష్కరించకుంటే నేరం

- జేసీ చామకూరి శ్రీధర్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : రెవిన్యూ అర్జీలను గడువులోగా పరిష్కరించకపోతే రెవిన్యూ అధికారులు నేరం చేసినట్లేనని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. రెవిన్యూ అంశాలపై డివిజన్, మండలస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రెవిన్యూ అంశాలపై ప్రజలనుంచి అధిక సంఖ్యలో అర్జీలు వస్తున్నాయని చెప్పారు. రెవిన్యూ సమస్యలపై ప్రతిరోజు మండలస్థాయి అధికారులతో విధిగా ఆర్.డి.ఓ.లు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం రెవిన్యూ అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న 217 అర్జీలు తక్షణమే పరిష్కరించాలన్నారు. రీసర్వేలో వచ్చిన ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారమార్గం చూపాలన్నారు. రెవిన్యూ దస్త్రాల స్వచ్ఛీకరణ ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలన్నారు. భూ సర్వే సమయంలో భూమి హక్కుదారులను పిలిపించి హద్దులు చూపాలన్నారు. హద్దురాళ్లు వేసే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలన్నారు. గృహనిర్మాణాల ప్రక్రియ వేగంగా జరిగేలా అధికారులు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. లబ్దిదారులకు రుణాలు పంపిణీ చేసే ప్రక్రియలో మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని ఆయన అసహనం వ్యక్తంచేశారు.

దివ్యాంగుల సంరక్షణ చట్టం పక్కాగా అమలు చేయాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : దివ్యాంగుల సంక్షేమం, హక్కుల సంరక్షణ కోసం 2016లో ఏర్పాటైన చట్టం పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సంరక్షణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటయింది. కమిటీ చైర్మన్ గా వ్యవహరించే జిల్లా కలెక్టర్ ఛాంబర్లో బుధవారం జిల్లాస్థాయి కమిటి తొలిసమావేశం జరిగింది. దివ్యాంగుల సంరక్షణ చట్టం రాజ్యాంగంలోని 72వ ఆర్టికల్ ఆధారంగా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. 22 మందితో జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటైందని కలెక్టర్ ప్రకటించారు. మానసిక దివ్యాంగుల సంరక్షణపై పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. దివ్యాంగుల హక్కుల సంరక్షణకు అధికారులంతా చర్యలు తీసు కోవాలన్నారు. దివ్యాంగులకు వృత్తి నైపుణ్యాల వృద్ధికోసం అనుబంధ శాఖల అధికారులు శిక్షణలు ఇవ్వాలన్నారు. ప్రతివైద్యశాలలోనూ దివ్యాంగులకు ప్రత్యేకంగా బెడ్లు కేటాయించి వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే దివ్యాంగుల కోసం ప్రత్యేక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చట్టం అమలులోకి వచ్చిన విషయాన్ని దివ్యాంగులకు తెలియజేయాలని, చట్టంలోని నియమనిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, డి.ఆర్.డి.ఏ. పి.డి. అర్జున్ రావు, డి.పి.ఓ. రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్చార్జి అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లు

- దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర

విశాలాంధ్ర - వేటపాలెం : చంద్రబాబు, లోకేష్ అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్లు అని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు, వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామంలోని తవ నివాసంలో బుధవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరులో నిర్వహించిన యువ గళం యాత్రలో నారా లోకేష్ చేనేతలతో ముఖాముఖి కార్యక్రమంలో అన్ని అబద్ధాలు చెప్పారన్నారు. 2017లో జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో ఆనాటి ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు చేనేత పై జి. ఎస్.టి వద్దని గట్టిగా చెప్పారని చేనేతలతో ముఖాముఖిలో చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశాడు. 2017 జూన్ 3 న నిర్వహించిన 15వ జి.ఎస్.టి. కౌన్సిల్ సమావేశంలో చేనేతపై చర్చ జరుగగా ఆ సమావేశంలో ఆనాటి మంత్రి యనమల రామకృష్ణుడు ఉన్నాకాని చేనేతపై ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. లోకేష్ 15వ జి.ఎస్.టి. కౌన్సిల్ సమావేశం మినిట్స్ తెచ్చుకొని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు.